ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

## సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 సంచిక -80 శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




## మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ స్థానంలో

# విబి-జి రామ్ జి

- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం..
- వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన..
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు..
- లోక్ సభలో వీబీజీ రామ్ జీ బిల్లుకు ఆమోదం...

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 18 :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర (మిగతా 2లో)

## మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పజెప్పడమే

# కూటమి భారీస్కాం

- చంద్రబాబు నిర్ణయాన్ని కోటి 4 లక్షల మంది వ్యతిరేకించారు..
- కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత...
- ఈ పోరాటం ఇంతటితో ఆగదని స్పష్టీకరణ
- ప్రజల ఆకాంక్షనూ గవర్నర్‌కు తెలిపాం..
- దేశ చరిత్రలో ఇంతవరకూ ఇలాంటి ఉద్యమం జరగలేదు..
- ప్రైవేటు సిబ్బందికి ప్రభుత్వం జీతాలివ్వడం మరో స్కాం
- కోర్టుకు వేస్తాం.. అక్కడ కూడా సంతకాల ప్రతులను చూపిస్తాం..
- ప్రైవేటీ కరణను ఆపాల్సిందే.. జగన్



**విజయవాడ, డిసెంబర్ 18 :**

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన (మిగతా 2లో)

## భూవివాదాల పరిష్కారానికి

# ప్రాధాన్యత

- కావాలనే కొందరు భూవివాదాలు సృష్టించే యత్నం
- విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు..
- భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల జోక్యం సహించం..
- కలెక్టర్ల సదస్సుల్లో సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు..




**అమరావతి, డిసెంబర్ 18 :**

22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడ తామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవి వాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధి,కారులకు సీఎం చంద్రబాబు సూచించారు. (మిగతా 2లో)

## చంద్రబాబుకు ఎకనామిక్

# టైమ్స్ అవార్డు

- చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక..
- మంత్రులు, కలెక్టర్లు అభినందనలు..
- ఈ తరహా అవార్డులు ఎన్నడూ తీస్కోలేదు..
- చంద్రబాబు వెల్లడి..



**అమరావతి, డిసెంబర్ 18 :**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న వ్యాపార సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఎకనామిక్ టైమ్స్ పత్రిక ఆయన్ను “బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్”గా ఎంపిక చేసింది. రాష్ట్రానికి పెట్టుబడుల్ని రప్పించడంలో చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు, ఆ మేరకు గూగుల్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్న తీరు, ఇలా పలు అంశాలకు గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం ప్రకటించింది.ఇవాళ కలెక్టర్ల సదస్సు సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ప్రకటించిందని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. దీంతో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబుకు కుర్చీల్లో నుంచి లేచి నిలబడి స్టాండింగ్ ఓవేషన్ కూడా (మిగతా 2లో)

# రెండు నెలల్లోనే జైలుకు

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆగేవరకు పోరాటం...
- ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు కోర్టుకు..
- తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన గుణపాఠం చెబుతాం..
- వైయస్ జగన్ వెల్లడి..



**తాడేపల్లి, డిసెంబర్ 18 :**

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆగే వరకూ పోరాటం కొనసాగుతుందని వైయస్ జగన్ ప్రకటించారు.మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను నిరసిస్తూ వైసీపీ పోరాటం కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది. కోటి సంతకాలతో గవర్నర్ ను కలవనున్న జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ అడ్డుకునేందుకు కోర్టుకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో కీలక వ్యాఖ్యలు చేసారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయనున్న కూటమి సర్కార్‌కు అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మెడికల్ కళాశాలల ప్రయివేటు నిర్వహణ బాధ్యత తీసుకునే వారిని రెండు నెలల్లో జైలుకు పంపుతామని హెచ్చరించారు. కాగా..మెడికల్ కళాశాలల ప్రైవేటీకర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మొత్తం కోటి 4 లక్షల 11,136 మంది (మిగతా 2లో)

## పోలీసింగ్ అంటే

# భయం వుండాలి

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు..
- క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న జిల్లాలను సమీక్షించాలి..
- రెండో రోజు కలెక్టర్ల సదస్సులోశాంతిభద్రతలపై చంద్రబాబు..



**అమరావతి, డిసెంబర్ 18 :**

రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. (మిగతా 2లో)

# దమ్ముంటే నన్ను జైలుకు పంపు

- జగన్ ఓ విజిటింగ్ పొలిటీషియన్..
- పిపిపి మోడల్‌పై అవగాహన రాహిత్యం..
- కోటి సంతకాల సేకరణ పేరుతో కొత్త డ్రామాలు..
- ఆసుపత్రులను నిర్మించిన వారిని జైలుకు పంపుతామనడం అజ్ఞానం..
- దమ్ముంటే వైద్య మంత్రిగా తనను జైలుకు పంపాలని సవాల్..
- జగన్ తీరుపై మంత్రి సత్యకుమార్ ఆగ్రహం..




**అమరావతి, డిసెంబర్ 18 :**

రాష్ట్రంలో ఒక విజిటింగ్ పోలిటీషియన్ అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ విమర్శించారు. కావాలని బలప్రదర్శనలు చేయడం ఆయనకు రివాజుగా మారిందన్నారు. గవర్నర్‌ని కలిసి కోటి సంతకాల సేకరణ అంటూ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. ఈ మేరకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఖరిపై మంత్రి సత్య కుమార్ నిప్పులు చెరిగారు. ఈ రోజు అన్ని పరిధిలు దాటి చింత చచ్చినా పులుపు చావలేదన్న విధంగా ఆయన (మిగతా 2లో)



పశువుల దాణా రైతులకు అందించిన డాక్టర్ మృదుల

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు సబ్సిడీ దాణా పంపిణీ

**కనేకల్, డిసెంబర్ 18 :**
కనేకల్ మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో పాడి రైతులకు కాన్సంట్రేటెడ్ దాన ను 50 శాతం సబ్సిడీ తో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 150 బస్తాల దాన ను అర్హులైన పాడి పశువుల రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మృదుల మాట్లాడుతూ దాన యొక్క అసలు మార్కెట్ ధర ఒక్కో బస్తాకు ?1,110 కాగా, ప్రభుత్వ సబ్సిడీ కారణంగా రైతులు కేవలం ?555 మాత్రమే చెల్లించి పొందారు. ఈ రాయితీ వల్ల పాడి రైతుల పై ఆర్థిక భారం తగ్గి, పశుపోషణ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. అంతే కాకుండా రైతులకు పశు పోషణ, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పశు వైద్యశాల పశువైద్య అధికారి మృదుల గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఎకనామిక్స్ టైమ్స్ అవార్డు రాష్ట్రానికే గర్వకారణం

*మండల టిడిపి కన్వీనర్ వన్నా రెడ్డి ..*
*సగర ఉప్పర సంఘం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్ ..*

**కనేకల్ డిసెంబర్ 18:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా నేత నారా చంద్రబాబు నాయుడు కు ఎకనామిక్స్ టైమ్స్ బిజినెస్ అవార్డు రావడం రాష్ట్రానికే గర్వకారణమని మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి, సగర ఉప్పర సంఘం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చిన్న విషయం కాదని చాలా అత్యుత్తమమైన సంస్కరణలు, తెలివితేటలు గలవారికి ఈ అవార్డు దక్కుతుందన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో విధ్వంసం సృష్టిస్తే చంద్రబాబు నాయుడు పరిపాలనలో కేవలం 18 నెలల పరిపాలనలో ఎన్నో అద్భుతమైన సంస్కరణలు ఆర్థిక మెరుగులు దిద్ది రాష్ట్రానికి అత్యున్నతమైన పెట్టుబడులు వచ్చే విధంగా చేసి రాష్ట్రానికి దిశా, దశ చూపించి అత్యుత్తమమైన అవార్డులను గెలుచుకోవడం ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ సూపర్ స్థాయిలో విజయవంతం చేసి వాటిని అమలు చేస్తూ, రాష్ట్రానికి అవసరమైన అభివృద్ధి పనులు ఎక్కడ ఆపకుండా కొనసాగిస్తూ రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబును చూసి చుట్టుపక్కల రాష్ట్రాలే కాక దేశం కూడా గర్వించదగ్గ ప్రశంసలు పొందుతున్నారన్నారు. అతను చేసే కృషి పట్టుదల నిరంతర శ్రమను గుర్తించి ఎకనామిక్స్ టైమ్స్ అవార్డు దక్కిందన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు అమలు దిశగా ఎన్నో పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు అందిస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణ గూగుల్ డేటా సెంటర్, కాగ్నిజెంట్, మైక్రోసాఫ్ట్, ఫుడ్ రిఫైనరీ పరిశ్రమలు, విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు పదకొండు వేల కోట్ల రూపాయలు తేవడం తదితర ఎన్నో అద్భుతమైన పెద్ద కంపెనీలను తీసుకురావడంలో విజయవంతం అయ్యారన్నారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు రాష్ట్రానికి ఎన్నో చేపట్టి పరిశ్రమలను తీసుకొచ్చి రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి రాష్ట్రాన్ని దేశం లోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చేయడంలో చంద్రబాబు ముందు ఉంటారని దానికి ప్రజలు సహకరించాలని కోరారు. రాయదుర్గం ఎమ్మెల్యే మా ప్రియతమ నేత, అజాతశత్రువు కాలువ శ్రీనివాసులు,కు జిల్లా పార్లమెంట్ అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడు,లోకేష్ బాబు గారికి రాయదుర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.





# 20న జిల్లా అథ్లెటిక్స్ క్రాస్‌కౌంట్ ఎంపిక

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 18 :**
అనంతపురం జిల్లా అథ్లెటిక్స్ ఆధర్వంలో 20వ తేదీ ఆర్డిటి స్టేడియంలో క్రాస్‌కౌంట్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా అసోసియేషన్ కమిటీ చైర్మన్ ఇస్మాయిల్,, సుదర్శన్, రవి తెలిపారు. అండర్-16, అండర్-18, అండర్-20 విద్యార్థినీ విద్యార్థినులు 24, 25వ తేదీల్లో స్టేడియంకు ఉదయం ఏడు గంటలకు జనన ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలిపారు.

# 21న పామిడిలో హిందూ సమ్మేళనం

**పామిడి, డిసెంబర్ 18:**
శ్రీ సరస్వతీ విద్యామందిరంలో ఈనెల 21న హిందూ సమ్మేళనంను నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు తెలిపారు. హిందువులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. భారతదేశానికి హిందూ ధర్మం, సంస్కృతి, సమాజం ఆత్మ వంటిదని హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి దేశాన్ని విశ్వగురువుగా నిర్మాణం చేయాలన్న లక్ష్యంతో 1925లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నుండి శ్రీ సరస్వతీ విద్యామందిరం వరకూ శోభాయాత్ర ఉంటుందని, అనంతరం జరిగే హిందూ సమ్మేళనంలో బిజ్వారా అంబాత్రయ క్షేత్రం డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వాములు, అనంతపురం అడ్వకేట్ లలితా ప్రభాకర్, తాడిపత్రి విభాగ్ కార్యకారిణి కత్తి రామచంద్రరెడ్డి హాజరవుతారని తెలిపారు. వందేళ్ళ ప్రయాణంలో ఘన విజయ గాథలను స్మరించుకుంటూ హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మతా భావన, స్వధర్మం పట్ల అంకితభావం వంటి వాటిని వికసింపజేసేందుకు అందరి భాగస్వామ్యాన్ని కోరుతూ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కనేకల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**కనేకల్ డిసెంబర్ 18:**
అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన డీసీ నాగమద్దయ్య, ఏసీ హనుమంత రావు, ఏఈఎస్ శ్రీరామ్ కనేకల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో జరుగుతున్న కార్యకలాపాలపై తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, అక్రమ మద్యం నివారణ చర్యలు, తనిఖీలు, గస్తీ వివరాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా అక్రమ మద్యం, గంజాయి వంటి నిషేధిత పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై సమాచారం అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కనేకల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా స్థాయి అధికారులు

# రెండవ ముంబాయిలో ట్రాఫిక్ కష్టాలు!

*నివారణ చర్యలు శూన్యం..*
*ఇబ్బందుల్లో ప్రజలు..*

**పామిడి, డిసెంబర్ 18:**
రెండవ ముంబాయిగా పేరుప్రఖ్యాతలు పొందిన పామిడిలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. నివారణ చర్యలు చేపట్టాల్సిన పోలీసులు పట్టించుకోకపోవటం కారణంగా రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికం అవుతోంది. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు ప్రకటిస్తున్నారే కానీ ఆ దిశగా చర్యలు శూన్యం కావటంతో పోలీసు ఉన్నతాధికారుల మాటలు రాజకీయ నాయకుల వాగ్దానాలుగా మారుతున్నాయన్నది పలువురి వాదన.

వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన పామిడి అనునిత్యం వాహనాల రాకపోకలు, జనాల రద్దీతో కిటకిటలాడుతుంటుంది. వ్యాపార నిమిత్తం వస్తున్న వాహనాలు, గ్రామీణ వాసులను తరలిస్తున్న డీజల్ ఆటోలు, ప్రయాణికుల సౌకర్యార్థం రాకపోకలు సాగిస్తున్న ఆర్టీసీ బస్సులు రోడ్డుకు అడ్డంగా మధ్యలో నిలుపుతుండటంతో ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనదారులు, పాదచారులు ఎటూ వెళ్ళలేక దిక్కుతోచని పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసుస్టేషనుకు అతిసమీపంలో ఉన్నటువంటి బస్టాండ్, వాల్మీకి, అంబేద్కర్ సర్కిల్స్, ఎద్దులపల్లిరోడ్డు ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటాయి. ఈప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు, డీజల్ ఆటోలు రోడ్డుకు అడ్డంగా మధ్యలో నిలుపుతుండటమే ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణం కాగా దుఖాణాల ముందు వెలసిన చిన్నచిన్న దుఖాణాలు, టీస్టాల్స్, తోపుడుబండ్లు, పూలు, పండ్ల గంపలు అధికం కావటం ఇదేక్రమంలో వ్యాపార నిమిత్తం వస్తూ ద్విచక్రవాహనాలను ఎక్కడికక్కడ వదిలెయ్యటం కనీసం నడవలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి. గతంలో పోలీసులు, హెూంగార్డులను పలుచోట్ల ట్రాఫిక్ నియంత్రణ కోసం నియమిస్తూ అప్పుడప్పుడూ ఎస్ఐ, సిఐలు సైతం ట్రాఫిక్ లో ఉండేవారు ప్రస్తుత నేపధ్యం వారంతా పోలీసుస్టేషనుకే పరిమితమయ్యారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేకపోవటంతో ఆర్టీసీ బస్సులు, డీజల్ ఆటోలు, వాహనాలను రోడ్డుకు అడ్డంగా మధ్యలో నిలుపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమవుతోంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన పామిడిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రధాన కూడళ్ళలో పోలీసులు హెూంగార్డులను నియమించి ఎస్ఐ, సిఐల పర్యవేక్షణలో పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ట్రాఫిక్ సమస్య నుండి విముక్తిని కలిగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



అంబేద్కర్ సర్కిల్‌లో స్తంభించిన ట్రాఫిక్



వాల్మీకి సర్కిల్‌లో స్తంభించిన ట్రాఫిక్

# పట్టుదలతో చదివితే అద్భుత విజయాలు

**పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికపై సమీక్షా సమావేశం..**
**తహసీల్దార్ బ్రహ్మయ్య ..**

**కనేకల్, డిసెంబర్ 18 :**
పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికను పట్టుదలతో చదివితే అద్భుతమైన విజయాలు సాధ్యమవుతాయని తాసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు. మండల స్థాయి అధికారులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ, అధికారులు పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించాలని, మండలంలోని పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి 100 రోజుల ప్రణాళికలో భాగంగా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని, పాఠశాలలో నిర్వహించే ప్రతి పరీక్షను తప్పనిసరిగా రాసేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు సైతం విద్యార్థుల విషయంలో బాధ్యతగా మెలగాలని అప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రు లేనని తల్లిదండ్రుల పట్టుదల, సహకారంతోనే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానాలకు చేరుతారన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు అధికారులతో మేధావులతో తల్లిదండ్రులు సంప్రదించి విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలను రచించి వారికి అత్యున్నతమైన విద్య ప్రమాణాలు అందించే మార్గాలను దిశ నిర్దేశం చేయాలన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణత శాతం కన్నా ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం 100కు 100% అందించే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతికి ఎంతో అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని విద్యార్థులు సైతం గుర్తించి వారి ఉన్నతికి వారే బాటలు వేసుకోవాలన్నారు. దీనికి ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విజయసింహ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఎంఈఓ 1 లక్ష్మన్న, ఎంఈఓ 2 శంకర్‌తో పాటు మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

# పాఠశాలలను సందర్శించిన డైట్ బృందం

**దుద్దేకుంట, గంగవరం పాఠశాలల పరిశీలన...**

**బెళుగుప్ప, డిసెంబర్ 18:**
పాఠశాలల్లో విద్యార్థుల యొక్క చతుర్విధ ప్రక్రియల సామర్థ్యాలను డైట్ బృందం పరిశీలిస్తోంది. అందులో భాగంగానే గురువారం బెళుగుప్ప మండలం పరిధిలోని దుద్దేకుంట, గంగవరం ఎస్సీ ప్రాథమిక పాఠశాలను డైట్ బృందం సందర్శించి తరగతుల వారీగా వారి స్థాయిని బట్టి గణితం నందు చతుర్విధ ప్రక్రియలు, తెలుగు , ఇంగ్లీషు చదవడం రాయడం అక్షరాల గుర్తింపు, తెలుగు ఇంగ్లీష్ నందు పదాల డిక్టేషన్ నిర్వహించి అక్కడే వాటిని కరెక్షన్ చేసి విద్యార్థుల సామర్థ్యాలను లెక్కించారు. విద్యార్థుల పరిశీలనానంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి పరిశీలనలో గుర్తించిన సమస్యలను, సలహాలను, సూచనలను ఉపాధ్యాయులకు ఇచ్చారు. ఈ పాఠశాలల పరిశీలనలో సీనియర్ డైట్ ఎలక్షన్ గోవిందరాజులు, అస్లాం బాష, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో సమావేశమైన డైట్ బృందం



పాఠశాలల్లో విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలిస్తున్న డైట్ బృందం సభ్యులు

## బెళుగుప్ప తహసిల్దార్ కార్యాలయంలో
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక సహాయ కేంద్రం ఏర్పాటు

**సమస్యలను మండల స్థాయి, డివిజన్ స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చు..**
**తపసీల్దార్ అనిల్ కుమార్..**

**బెళుగుప్ప, డిసెంబర్ 18:**
బెళుగుప్ప తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజలు పి జి ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సహాయ కేంద్రంలో కేవలం సోమవారం మాత్రమే కాకుండా మిగిలిన రోజులలో కూడా ప్రజా సమస్యల పరిష్కారమునకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టరు ఓ. ఆనంద్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు భూమికి సంబంధించిన సమస్యలలో కొన్ని అనగా మ్యుటేషన్, ఆర్.ఓ. ఆర్. (రికార్డు అఫ్ రైట్స్), యఫ్. లైన్ మరియు సబ్ డివిజన్ వంటి చాలా సమస్యలు మండల స్థాయి నందు పరిష్కరింప బడతాయన్నారు. కావున సదరు సమస్యలకు సంబంధించి పరిష్కారము కై మొదట మండల స్థాయి లో తహశీల్దారు ను సంప్రదించాలన్నారు. సదరు సమస్యలు మండల స్థాయి, డివిజన్ స్థాయి నందు పరిష్కారం కాని సమయంలోనే జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలన్నారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సవరించిన " ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం సవరణ 2025 మేరకు భూమి రికార్డుల మార్పునకై అప్పీలేట్ అధికారి గా సబ్ కలెక్టర్/రెవిన్యూ డివిజనల్ అధికారి వారిని బదలాయించడం మైందన్నారు. కావున భూమి రికార్డుల మార్పునకు ఆర్ ఓ ఆర్ సంబంధించిన సమస్యల పరిష్కారానికై రెవిన్యూ డివిజనల్ అధికారి ని సంప్రదించాలాన్నారు...




బెళుగుప్ప తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సహాయ కేంద్రం



వివరాలను వెల్లడిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్

# 21న ఉచిత కంటి మెగా వైద్యశిబిరం

*నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్ రావు ..*

**పామిడి, డిసెంబర్ 18:**
శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపంలో ఈనెల 21వ తేదీ ఉచిత కంటి మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్‌రావు తెలిపారు. బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి అసుపత్రి వారే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభిరానికి హాజరయ్యే వారు ఆదారుకార్డు జిరాక్స్ రెండు పాసుపోర్టుసైజు ఫోటోలు తీసుకుని రావాలని, పామిడి మండల ప్రజలు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్ రావు కోరారు.





పేకాట ఆడుతూ పట్టుబడిన నిందితులు

# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**ఆత్మకూరు, డిసెంబర్ 18:**
ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామం శివారులో పేకాటఆడుతున్న ఆరుగురిని గురువారం ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ. 23 వేలు నగదు, 6 సెల్ ఫోన్లు, మూడు మోటర్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు.

# డాక్టర్ రామసుబ్బయ్య మరణం తీరని లోటు

**అనంతపురం రూరల్, డిసెంబర్ 18 :**
వైద్యరంగంలో విశేషమైన సేవలందించిన డాక్టర్ రామసుబ్బయ్య గారి మరణం వ్యక్తిగతంగా తమ కుటుంబానికి తీరని లోటని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. డాక్టర్ రామసుబ్బయ్య మరణంపై వారు విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని.. అలాగే వారి కుటుంబసభ్యులు దీని నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే సమయంలో డాక్టర్ రామసుబ్బయ్య గారితో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరిటాల రవీంద్ర మరణం తర్వాత ఆయన వర్ధంతికి అనేక సార్లు వెంకటాపురంలో రెడ్ క్రాస్ సొసైటీ తరుపున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో తమకు వచ్చిన గుర్తింపుకు ప్రధానమైన కారణం డాక్టర్ రామసుబ్బయ్య అన్నారు. ఆయన జిల్లా వైద్య రంగానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటాయని సునీత, శ్రీరామ్ అన్నారు...



# ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, డిసెంబర్ 18:**
పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక దేవాలయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో గురువారం మాస శివరాత్రి పునస్కరించుకొని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామికి క్షీరాభిషేకం,అభిషేకాలు గావించి, స్వామి వారికి మహా మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.





ఎస్ఎండి ఇస్మాయిల్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## వైకాపా పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్ఎండి ఇస్మాయిల్‌కి శుభాకాంక్షలు

**తనకల్లు, డిసెంబర్ 18:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవి అయిన పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియమితులైన కదిరి నియోజకవర్గ వైసీపీ మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్‌ని పలువురు వైకాపా నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్సీపి నాయకులు కదిరి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, బాబ్జాన్, నరేంద్రనాథ్, మట్టమడుగు సూర్యనారాయణ, హరినాథ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తనకల్లు తెదేపా కన్వీనర్‌గా తొట్లిరెడ్డి శేఖర్ రెడ్డి నియామకం

**తనకల్లు, డిసెంబర్ 18:**



మండల పరిధిలోని తిరుమలయ్యగారి పల్లికి చెందిన తొట్లిరెడ్డి శేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా రెండవసారి ఎన్నికయ్యారు. తెదేపా ప్రతిపక్షంలో వున్నప్పుడు పార్టీ కన్వీనర్‌గా ఎన్నిక చేసిన ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు తన బ ు జ న స్కం ధా ల పై మండలంలో వైసీపీకి ఎదురొడ్డి నిలబడ్డ మనిషి తొట్లిరెడ్డి శేఖర్ రెడ్డి. ఈయన కష్టానికి ఫలితంగా మళ్ళీ ఈయన ఎన్నికను స్వాగతిస్తూ ఆయనకే మళ్ళీ కన్వీనర్ పట్టం కట్టారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా మండలంలోని సమస్యల పట్ల చొరవ చూపుతానని ఆయన పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు.



శ్రీ అంజయ్య స్వామికి పూలతో అలంకరణ

## శ్రీ అంజయ్య స్వామికి విశేష పూజలు

**అమరాపురం, డిసెంబర్ 18:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో వెలసిన శ్రీ అంజయ్య స్వామి దేవాలయము నందు వైభవంగా శ్రీ అజ్జయ్య స్వామికి గురువారం ప్రధాన అర్చకులు శ్రీ జోగప్ప స్వామి శ్రీ సిద్ధార్థ స్వామి సోడోపచార పూజలు, శ్రీ అంజయ్య స్వామికి పూలతో అలంకరణ, మహా మంగళహారతి వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడును తీర్చుకున్నారు.. వచ్చిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.



శ్రీ లక్ష్మీదేవికి పూలతో అలంకరణ

## శ్రీ లక్ష్మీదేవికి అభిషేకం

**అమరాపురం, డిసెంబర్ 18:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో నూతనంగా వెలసిన శ్రీ లక్ష్మీదేవి దేవాలయం. వైభవంగా శ్రీ లక్ష్మీదేవికి గురువారం అర్చకులు సిద్ధార్థ స్వామి అభిషేకం, కుంకుమార్చన, పంచామృత అభిషేకం, వివిధ రకాల పూజలు నిర్వహించారు .శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి వచ్చిన భక్తాతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కుబడులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

# గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతుల వెల్లువ

### హిందూ శ్మశానవాటిక, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, డ్రైనేజీపై వినతులు.. ఎన్ హెచ్‌తో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కోసం బీజేపీ వినతి ..



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో మహేష్, ఏవో ఖతిజున్ కుబ్రా

**ముదిగుబ్బ, డిసెంబర్ 18:**
తహశీల్దార్ కార్యాలయంలో ధర్మవరం ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో గురువారం గ్రీవెన్స్ (మీకోసం... ప్రజా పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ మునిస్వామి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గంగన్న, మండల సర్వేయర్ సుశాంతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర రెడ్డి మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పట్టణ సమస్యలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా దాదాపు 20 వేల జనాభా కలిగిన ముదిగుబ్బ పట్టణంలో ఇప్పటివరకు హిందూ స్మశాన వాటిక లేకపోవడం పట్ల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూమి లేని చోట ప్రైవేటు భూమిని గుర్తించి కేటాయించాలని కోరుతూ పబ్లిక్ జాయింట్ రివ్యూ సిస్టమ్ (పిజెఆర్ఎస్) లో వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా కస్తూరిబా కాలనీలో ప్రభుత్వం ఆమోదించిన లేఔట్‌కు విరుద్ధంగా, భవిష్యత్ అవసరాల కోసం వదిలి పెట్టిన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. గతంలో అధికారులను లోపరుచుకొని పలువురు ఆన్లైన్లో ప్రభుత్వ భూములను నమోదు చేసుకున్నారని, వాటికి డూప్లికేట్ పట్టాలు తయారు చేసుకుని ఆ భూములను ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకోవడం జరుగుతుందన్నారు. వాటిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని కోరారు.
అదేవిధంగా ముదిగుబ్బలో క్రీడామైదానానికి కేటాయించిన భూమిలోనూ నకిలీ పట్టాలు సృష్టించి అక్రమ కట్టడాలు చేపడుతున్నారని పేర్కొంటూ, వాటిని వెంటనే అడ్డుకోని ఆ స్థలాన్ని మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలని వివరించారు. గత ఐదేళ్లలో అసలైన లబ్ధిదారులు కాకుండా పేదల స్థలాలను నకిలీ పట్టాలతో కబ్జా చేసిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ముదిగుబ్బలోని మురికి కాలువల నీరు చెరువులో కలుస్తుండటంతో చెరువునీరు కలుషితమవుతోందని తెలిపారు. దీని వల్ల చేపలు, పశుపక్షాదులు మృతిచెందుతున్నాయని, ఆ నీటిని వ్యవసాయానికి కూడా వినియోగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. డ్రైనేజీ నీటిని చెరువులోకి వెళ్లకుండా మళ్లించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలం క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ ఆర్డీవో మహేష్‌కు వినతి పత్రం అందజేశారు. మనోహర్ వెంట కొలసాని చంద్ర, గోర్తి నందశేఖర్, మర్తాడు రామ్మోహన్, టీఎన్ పాలెం రాఘవ, మల్లెల నారాయణస్వామి, బసిరెడ్డిపల్లి అశోక్, జబిఉల్లా, బాలచంద్ర నలయకుంటపల్లి, గోపాల్, తుమ్మల శ్రీనివాసులు ఉన్నారు.

**జాతీయ రహదారి రైతులకు పరిహారం ఇవ్వాలి: బీజేపీ**
ముదిగుబ్బ%-%పుట్టపర్తి 342 జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు కోరారు. దీనిపై తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.
కదిరి సబ్‌రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, గత మూడు సంవత్సరాలుగా రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారుల్లో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధిక సంఖ్యలో ఇచ్చిన వినతి పత్రాలు చూపించగా అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారని, అయినా న్యాయం చేయలేని పరిస్థితి ఉందని చెప్పడం బాధాకరమని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేష్, దేశ్ నారాయణ, జనగాని నాగభూషణం, ఆరవేటి గంగూలప్ప, చంద్ర, సంజీవరెడ్డి, అశోక్ తదితర రైతులు, నాయకులు పాల్గొన్నారు.





ఆర్డీవోకు మండల సమస్యలు వివరిస్తున్న తుమ్మల మనోహర్
ఆర్డీవోకు సమస్యలు తెలుపుతున్న బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్

# హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి



సమావేశమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు

**తనకల్లు, డిసెంబర్ 18:**
సమాజ సేవలో వందేళ్లు పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర్థ భారత నిర్మాణానికై ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి తరలిరావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సమాజ సేవలో నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం హిందుస్థాన్ సంస్కృతి కనుక హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో ప్రారంభించబడిందని ఈ నూరు సంవత్సరాల ప్రయాణంలో మన విజయ గాధలను గుర్తుచేసుకునేందుకు, హిందూ సమాజం పట్ల గౌరవభావం ఏకాత్మతా భావన, స్వధర్మం పట్ల అంకితభావం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. 20వ తేదీ ఉదయం 10 గంటలకు తవలం గ్రామం, 27న తనకల్లులో జరిగే ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి, బిజెపి మండల కన్వీనర్ బాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి సురేంద్ర, ధార్మిక సెల్ బాలాజీ, మైనార్టీ మోర్చా బాబా ఫక్రుద్దీన్, సీనియర్ నాయకులు వెంకటరమణ, భజన సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, సి.దామోదర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం





మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనరసింహ, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి

# తమ్మడేపల్లిలో రెవెన్యూ గ్రామసభ

**అమరాపురం, డిసెంబర్ 18:**
మండల పరిధిలోని తమడేపల్లి గ్రామ పంచాయతీలో రెవిన్యూ గ్రామసభ తహసీల్దార్ లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్.ఐ. విన్సెంట్ పాల్ ,రెవెన్యూ కార్యదర్శి నేత్రావతి, పంచాయితీ కార్యదర్శి దయానంద్ అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనరసింహం, మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ మాట్లాడుతూ 2024 సంవత్సరం కు ముందు పట్టా భూములకు అగ్రిమెంట్లు రాసుకున్న రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బీ.సీ. కాలనీలో రోడ్డు లేదని దారి చూపించాలని కాలోని వాసులు కోరారు. పరిశీలించి దారి చూపిస్తామని వారు తెలిపారు.రైతుల సమస్యలు పరిష్కారం కోసం రెవిన్యూ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ నాగరాజు, మార్కెట్ యాడ్ డైరెక్టర్ విరుపాక్షి, అను స్టూడియో డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్, ఎంపీటీసీ లింగరాజు, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, బూత్ కన్వీనర్ రామేలింగ,, మాజీ డీలర్ సిద్దేశ్వర.,, సిద్ధప్ప, ట్రైలర్ రామాంజి, వీఆర్‌ఏ హనుమక్క, చంద్ర, హనుమంతరాయ, ప్రజలు రైతులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న తెలుగు యువత నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, సమావేశంలో పాల్గొన్న రైతులు



పదోన్నతి పొందిన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న హరీష్ బాబు

## అంగన్వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

*35 మంది మినీ అంగన్వాడీ వర్కర్లకు, మెయిన్ టీచర్లుగా పదోన్నతి..*
*నియామక పత్రాలు అందజేత..*
*మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ..*

**బత్తలపల్లి, డిసెంబర్ 18:**
డిజిటల్ సేవలలో భాగంగా అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అభినందనీయమని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, సిడిపిఓ సరస్వతి పేర్కొన్నారు. గురువారం బత్తలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 234 అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన 5జి ఫోన్ లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా ఆన్లైన్ సేవలను వేగవంతం చేసేందుకు ఈ మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త సాంకేతికతను అందిపుచ్చుకొని లబ్దిదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం బత్తలపల్లి ప్రాజెక్టు పరిధిలోని 35 మంది మినీ అంగన్వాడి కార్యకర్తలకు అప్ గ్రేడ్ పద్ధతిలో మెయిన్ టీచర్లుగా పదోన్నతి కల్పిస్తూ, వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను హరీష్ బాబు అందజేశారు. వారి సేవలను గుర్తించి పదోన్నతి కల్పించడం పట్ల మినీ అంగనవాడి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, సిడిపిఓ సరస్వతి, సూపర్వైజర్లు చంద్రమ్మ, ఎర్రమ్మ, దేవమణి, కోఆర్డినేటర్ ఓబులమ్మ, పెద్ద సంఖ్యలో అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మాట్లాడుతున్న ఏజీసిడిఓ అనిత

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**కేజీబీవీ విద్యార్థినిలకు అవగాహన సదస్సు ..**
**చిన్న వయసులో పెళ్లిళ్లతో తల్లీబిడ్డల ప్రాణాలకు ముప్పు ..**
**ఏజిసిడిఓ అనిత..**

**బత్తలపల్లి, డిసెంబర్ 18:**
బాల్య వివాహాలు జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని ఏజీసిడిఓ అనిత పేర్కొన్నారు. గురువారం మండలంలోని సంజీవపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం అధ్యక్షతన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండకముందే వివాహం చేయడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. పేదరికం, అవగాహన లోపంతో తల్లిదండ్రులు చేసే ఈ తప్పుల వల్ల బాలికలు చిన్న వయసులోనే గర్భం దాల్చి పోషకాహార లోపంతో ప్రాణాపాయస్థితిని చేరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలవివాహాలు చేసేవారు, చేయించేవారు, ప్రోత్సహించేవారు ఎవరైనా సరే చట్టం ముందు నేరస్తు లేదని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ గుల్జార్ బేగం మాట్లాడుతూ, తమ చుట్టుపక్కల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు, అంగన్వాడి సిబ్బందికి సమాచారం అందించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## చంద్రబాబుకి బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పట్ల హర్షం

*ఈ అవార్డు రాష్ట్రానికి వచ్చినట్లుంది. ..*
*టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ..*

**రోళ్ల, డిసెంబర్ 18 :**
సీఎం చంద్రబాబుకు దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రావడం సంతోషంగా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిపేర్కొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మడకశిర ప్రాంత ప్రజల తరపున శుభాకాంక్షలు, తెలియజేశారు. గతంలో హైదరాబాద్ టెక్నికల్ హబ్ గా తీర్చిదిద్దడం, ఇతర రాజకీయ నాయకులకు భిన్నంగా తానే పెట్టుబడులు వేటకు వెళ్లి పరిశ్రమలను సాధించుకు వస్తూ "సీఈఓ చీఫ్ మినిస్టర్ "పిలువబడటం, కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా క్యాబినెట్ సమావేశాలలో వాటిని ఆమోదించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని ది ఎకనామిక్ టైమ్స్ చంద్రబాబు కి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం, ప్రకటించిన అవార్డును మార్చి నెలలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి అందుకోవడం హర్షించదగ్గ విషయని తెలిపారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆర్థిక నిపుణులు న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జూరీ ఎంపిక చేసిందన్నారు, ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారవేత్తలకు సరళీకృతమైన విధానం తీసుకువచ్చి పెట్టుబడులు వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పార్కులను ఏర్పాటు చేసి పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి రూపు దిద్దుతున్నారు, గతంలో టిడిపి ప్రభుత్వంలో పెనుగొండ కియా పరిశ్రమ ఏర్పాటు చేయడం అక్కడున్న వాతావరణాన్ని చూస్తే ఏపీలో కాకుండా ఫారిన్ లో ఉన్నంత అనుభూతి వస్తుందన్నారు, కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేలల్లో ఉద్యోగ అవకాశాలు మడకశిర నియోజకవర్గం నుంచి వందల బస్సుల్లో కియా పరిశ్రమకు ఉద్యోగాలకు పోతున్నారని దీనివల్ల నిరుద్యోగ సమస్య తీరుతుంది అన్నారు, అందులో భాగంగానే మడకశిర ప్రాంతంలో సోలార్ హబ్, డిఫెన్స్ పరిశ్రమ, వంటి ఇతర పరిశ్రమలు రావడం వల్ల విద్యావంతులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వలసలను అరికట్టవచ్చు అన్నారు, జగన్మోహన్ రెడ్డి పాలనలో కేవలం దోచుకున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి చేసింది శూన్యం, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలను హింసించి ఇతర రాష్ట్రాలకు పంపించడం జరిగింది, అలాకాకుండా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు యువ నాయకులు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ గారు నిరంతర ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి కి బిజినెస్ ది రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ వచ్చినట్టు ఉందన్నారు. ఇంకో 20 సంవత్సరాలు చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్ర రూపురేఖలు మారుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగరాజు, దేవాలయ కమిటీ మెంబర్ నరసే గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



జగన్‌ను కలిసిన బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ

## జగన్‌ను కలిసిన బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 18 :**
మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా సేకరించిన ప్రజాభిప్రాయ పత్రాలను తాడేపల్లి నుంచి గవర్నర్ రాజభవన్‌కు తరలించే కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కర్నూలు జిల్లా పార్లమెంటు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివ నీలకంఠ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పట్ల హర్షం

*టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..*



**పెద్దకడబూరు, డిసెంబర్ 18 :**
ముఖ్యమంత్రి చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడంపై టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ ఎకనామిక్స్ టైమ్స్ అవార్డు పొందిన ఏకైక రాజకీయ నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్ర పుటల్లో నిలిచి పోయారన్నారు. ఏపీలో 18 నెలల్లో 10 లక్షల 70 వేల కోట్ల పెట్టుబడులు సాధించినందుకు, భారీ పెట్టుబడులతోపాటు సంక్షేమ పథకాల అమలు చేసిన విజనరీ చంద్రబాబుకు ఈ గౌరవం దక్కడం సరియైనదేనని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ను టెక్నికల్ హబ్ గా తీర్చిదిద్దడం ఇతర రాజకీయ నాయకులకు భిన్నంగా తానే పెట్టుబడుల వేటకు వెళ్లి పరిశ్రమలను సాధించుకొస్తున్న 'సీఈఓ చీఫ్ మినిస్టర్' గా పిలువడం గర్వకారణమన్నారు. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా కేబినెట్ సమావేశాలలో వాటిని ఆమోదించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ది ఎకనామిక్ టైమ్స్ చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును ప్రకటించిందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని నరవ రమాకాంతరెడ్డి తెలిపారు.

## శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి దేవాలయం ముఖద్వారం నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం

*దాత ఈరన్న..*

**పెద్దకడబూరు, డిసెంబర్ 18 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామ శివారుల్లో వెలసిన వ్యాసరాజ ప్రతిష్టిత శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి దేవాలయం ముఖద్వారం నిర్మాణం కొరకు బసలదొడ్డి గ్రామానికి చెందిన ఆలూరు ఈరన్న కుమార్తె రాధిక కుమారుడు ఆంజనేయులు పేరు మీదుగా గురువారం రూ. 50 వేలు విరాళంగా అందజేశారు. దాతలు శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి దాతలు పేరు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దాత ఈరన్న



శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి మూల విరాట్

# మోడల్ స్కూల్‌లో మండల స్థాయి సైన్స్ ఫేయిర్

**పెద్దకడబూరు, డిసెంబర్ 18 :**
పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ ఆర్పీ రాఘవేంద్ర ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను ఎంఈవో - 2 రామమూర్తి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల తరుపున సైన్సు ప్రాజెక్టులను ప్రదర్శించారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో పెద్దకడబూరు, హెచ్ మురవణి, నౌలేకల్, చిన్నతుంబళం గ్రామాల జెడ్పీ పాఠశాలల విద్యార్థులు, పెద్దకడబూరులోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ మోడల్ స్కూళ్ల విద్యార్థులు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సైన్ ఫెయిర్ లో తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో ఆరు ప్రాజెక్టులను జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపిక చేశారు. చిన్నతుంబళం జెడ్పీ పాఠశాల నుంచి గ్రీన్ ఎనర్జీ, ఎర్త్ స్పేస్, హెచ్ మురవణి జెడ్పీ పాఠశాల నుంచి ఎమర్జింగ్ టెక్నాలజీస్, పెద్దకడబూరులోని జెడ్పీ పాఠశాల నుంచి ఫిజిక్స్ విభాగం, కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి హెల్త్ అండ్ మెజీస్, ఏపీ మోడల్ స్కూల్ నుంచి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ప్రాజెక్టులను జిల్లాస్థాయి సైన్ ఫెయిర్ కు ఎంపికైనట్లు ఎంఈవో - 2 రామమూర్తి తెలిపారు.



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో - 2 రామమూర్తి



మండలస్థాయి సైన్స్ ఫెయిర్‌కు హాజరైన ఉపాధ్యాయులు



సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో - 2 రామమూర్తి

# పెద్దకడబూరు - ఆదోని రహదారి పనులు ప్రారంభించాలి

## రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 18 :**
పెద్దకడబూరు - ఆదోని ప్రధాన రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మబ్బు అంజనేయ మాట్లాడుతూ రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతులకు నిధులు విడుదలైనా ఇంత వరకు పనులు మొదలు పెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా గతంలో ఇప్పుడు ఉన్న కూటమి నాయకులే రహదారిలో చేపలు పట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అప్పుడు రోడ్డు గుర్తుంది కానీ ఇప్పుడు రోడ్డు గుర్తు లేదా అని కూటమి నాయకులపై మండిపడ్డారు. తక్షణమే రహదారి పనులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇస్మాయిల్, మండల సహాయ కార్యదర్శి దస్తగిరి, రైతు సంఘం నాయకులు వీరేష్, రమేష్, మహాదేవ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు అంజినేయ



రహదారులో ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు



మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

## మిరపలో సస్య రక్షణ చేపట్టండి

*ఉద్యాన శాఖ అధికారులు*

**కౌతాళం, డిసెంబర్ 18:**
మండలంలోని కామవరం, తోవి గ్రామాలలో మిరప తోటలను ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా ఈ డిసెంబర్ నెల లో ఉదయం పూట పొగ మంచు కురవడం, రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం, చలి, గాలి లో అధిక తేమ శాతం ఉండడం లాంటి భిన్న వాతావరణ మార్పుల వలన కాయ కుళ్ళు, కాయ మచ్చ తెగుళ్లు వ్యాపిస్తాయి, మరియు మిడ్జి ఈగ పూతని ఆశించి కాయలు వంకర పోతాయి. మరియు నల్ల పేను / నల్ల తామర పురుగులు పూతను, కాయలను ఆశించి నష్టపరుస్తాయి. కాబట్టి వీటి నివారణకు క్రింది మందులు రైతులు మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు. నల్ల పేను (నల్ల తామర) నివారణకు మొదటగా 3 రకాల జిగురు అట్టలు(తెలుపు, నీలం, పసుపు రంగు) ఎకరాకు 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలన్నారు. తర్వాత వేపనూనె 5000 పిపిఎం ఏ 2మిల్లి. లీ./లీటర్ లేదా వేపనూనె 10,000 పిపిఎంఏ 1మిల్లి. లీటర్/లీటర్ ఆ తర్వాత కింది రసాయన మందులు మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. ఇతియాన్ 50% ఇ. సి. ఏ 2.మి. లీ/లీటర్ ఫిప్రోనిల్ 80 % డబ్ల్యు. జి ఏ 0.4 గ్రాం/లీటర్ లేదా స్పైరోటేట్రమాట్ 1మి. ల్లి./లీటర్ లేదా బ్రోఫ్లా నిలిడ్ ఏ 20 మి. ల్లి./200 లీటర్ నీటికి లేదా ఫ్లూక్సమెతమైడ్ 160 మి. ల్లి/ 200 లీటర్ నీటికి కలిపి వాడాలన్నారు. కాయ కుళ్ళు / మచ్చ నివారణకు నేటివో ఏ 1 గ్రామ్ /లీటర్ , కాబిరియో టాప్ ఏ 3గ్రామ్ /లీటర్ , మెరివోన్ ఏ 1మిల్లి. లీటర్ /లీటర్ కలిపి చల్లాలన్నారు. మిడ్జి ఈగ నివారణకు కొరెజన్ ఏ 0.5 మి. లీ./లీటర్ , మార్షల్ ఏ 2 మి. లీ /లీటర్ , డెలిగేట్ ఏ 1 మి. లీ /లీటర్ కలిపి చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు రఘువరన్, మౌలాలి, రంగస్వామి , రామచంద్ర లు ఈరన్న హనుమంతు రమేష్ ఎక్స్ట్రా రైతులు పాల్గొన్నారు

## పంపనూరు ఆలయం అభివృద్ధికి రూ.12 కోట్లతో అంచనాలు

*ఎమ్మెల్యే పరిటాల సునీత ..*

**అనంతపురం రూరల్, డిసెంబర్ 18:**
రాప్తాడు నియోజకవర్గంలోని పలు ప్రముఖ ఆలయాల అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. ఎమ్మెల్యే పరిటాల సునీత ఇందుకోసం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారు. తాజాగా అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ తో పాటు పండమేరు శ్రీ వెంకటరమణస్వామి దేవస్థానం కమిటీ సభ్యులతో సమావేమయ్యారు. ఆలయాల వారిగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. దేవాదాయ శాఖ నుంచి నిధులు ఎంత తీసుకురావాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో పంపనూరు ఆలయ అభివృద్ధికి రూ. 12కోట్ల వరకు అంచనాలు సిద్ధం చేశారు. పండమేరు ఆలయానికి సుమారు రూ. 3నుంచి రూ. 6కోట్ల వరకు ఖర్చవుతుందని ప్రతిపాదించారు. ఈ అంచనాలతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలవాలని నిర్ణయించారు.

# వైద్య కళాశాలల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

**మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి..**
**పేదలకు వైద్య విద్య దూరం ప్రజారోగ్యానికి ముప్పు..**
**సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల వద్ద ధర్నా..**
**రోడ్డు దిగ్బంధం ..**
**పోలీసులకు సిపిఐ నాయకుల మధ్య ఘర్షణ..**
**సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య ..**

**ఆదోని డిసెంబర్ 18:**
రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలో పిపిపి విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆదోని మెడికల్ కళాశాల వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి టి వీరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ షాబీర్ భాష, సిపిఐ మండల కార్యదర్శి రాజు ,రైతు సంఘం తాలూకా కార్యదర్శి బసాపురం గోపాల్, సిపిఐ పట్టణ సహకార దర్శి రమేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా సమితి సభ్యులు విజయ్ నాయకత్వన పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు,, పిపిపి విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ ,ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్, రైతు సంఘం, డి హెచ్ పి ఎస్ నాయకులు ఆదోని, ఎమ్మిగనూరు ప్రధాన రహదారి ను దిగ్బంధం చేశారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు మరియు నాయకులకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుదర్శన్, విరుపాక్షి, పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, కె తిమ్మయ్య గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య గారు మాట్లాడుతూ పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ప్రతిపక్షంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైద్య విద్యకు పేదలకు దూరం చేసే పద్ధతుల్లో 107 108 జీవోలను తీసుకువచ్చి వైద్య విద్యను 50% ప్రైవేటీకరణ చేస్తే అప్పటిలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెట్టి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వంద రోజుల్లో 107 108 జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలలో భాగంగా జీవోలను రద్దు చేయకపోగా 100% వైద్య విద్యను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు.
పిపిపి విధానం వల్ల కేవలం వైద్య విద్యార్థుల నష్టపోవడంతో పాటు సామాన్య ప్రజలు వైద్యం ఉచితంగా చేపించుకోవాల్సినటువంటి పరిస్థితి ఉండదన్నారు. వైద్య కళాశాల రాష్ట్రానికి వస్తే దాని పక్కనే ఒకటి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాట అవుతుంది దానివల్ల సామాన్య ప్రజలు వైద్యం అందించుకోవడానికి అవకాశం ఉంటుంది. పిపిపి విధానం వల్ల పేదలకు విద్యతోపాటు వైద్యం కూడా దూరం చేసేటువంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని పేర్కొన్నారు.
విద్యార్థులు ఒకవైపు లక్షలలో ఖర్చుపెట్టి ఇంటర్ తో పాటు నీట్ శిక్షణకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసే చదివిస్తున్నారు నీటిలో అర్హతలు సాధించిన తరువాత వారికి పిపిపి విధానం వల్ల రాష్ట్రంలో ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో లేకుండా పోతాయని మండిపడ్డారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉండాల్సిన వైద్య విద్యను లాభాల కేంద్రంగా మార్చే ప్రయత్నం పిపిపీ విధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 590 ద్వారా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాల్సిన ఈ వైద్య కళాశాలలను ప్రైవేట్ భాగ్యసామికే అప్పగించడం ప్రభుత్వ భూములు భవనాలు మౌలిక సదుపాయాలు ఆసుపత్రులు దీర్ఘకాలం పాటు ప్రైవేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
పిపిపీ విధానంలో యాజమాన్య కోటాలో సీట్లకు భారీ ఫీజులు విధించే అవకాశం ఉందని దీనివల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతుందని తెలిపారు, వైద్య విద్య సీట్లు పెరుగుతాయన్న ప్రభుత్వ హామీలు అపద్ధపు మాటలేనని విమర్శలు చేశారు, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణను వేగవంతం చేసినట్లే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 107 108 590 రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు నాంది పలుకుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి పార్టీ సమావేశానికి కర్నూలు వెళ్తున్న సందర్భంగా స్థానిక ఆరెకల్ మెడికల్ కళాశాల దగ్గర సిపిఐ ప్రజా సంఘాలు చేసేటువంటి ఆందోళన కార్యక్రమం దగ్గరకు వచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి చాలామంది ఎమ్మెల్యేలు కూడా పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది మెడికల్ కళాశాలల పిపిపి విధానంలో కొన్ని మార్పులు చేసి ప్రభుత్వ రంగ సంస్థల బోర్డులను మెడికల్ కళాశాలలకు పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా నాయకులకు ఆయన తెలియజేశారు, సిపిఐ ప్రజా సంఘ నాయకులు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలన్నా, పేద విద్యార్థులు మెడికల్ విద్యను అభ్యసించాలన్న పి పి ఆధీనంలో కొనసాగితే లక్షల రూపాయలు చెల్లించలేక మెరిట్ ఉన్న చాలామంది పేద మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను కోల్పోవడం జరుగుతుందని, కావున పూర్తిస్థాయిలో మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఎంకన్న, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి అంజిత్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శి, శ్రీకాంత్, దస్తగిరి, కోశాధికారి శేఖర్ ,సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మెడికల్ కాలేజీ వద్దకు ఊరేగింపుగా వెళుతున్న దృశ్యం.
ఆరెకల్ వద్ద రోడ్డు దిగ్బంధనం చేస్తున్న సిపిఐ నాయకులు



ఆరెకల్ వద్ద రోడ్డు దిగ్బంధనం చేస్తున్న సిపిఐ నాయకులు



పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు ప్రజాసంఘాల నాయకులు . పోలీసులతో వాగ్వాదం. సిపిఐ నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేస్తున్న దృశ్యం

C M Y K



## ఈకేవైసీ కోసం ఇంటివద్దకు రావాలి

*ఫీల్డ్ అసిస్టెంట్ల హుకుం.. శ్రామికుల లగచాట్లు..*

**దువ్వూరు, డిసెంబర్ 18:**
దువ్వూరు మండలంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల తీరే వేరు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే శ్రామికులకు ఈ కేవైసీ పూర్తి చేయాలంటూ ప్రతివారం మీటింగ్ లో అధికారులు చెపుతున్నప్పటికీ, క్రింది స్థాయిలో సిబ్బంది మటుకు అవి ఆచరణలో పాటించడం లేదు. ఈ కేవైసీ చేయాలంటే ఫీల్డ్ అసిస్టెంట్ శ్రామికుని వద్దకు వెళ్లి చేయాలి. కానీ ఈ ఫీల్డ్ అసిస్టెంట్లు మటుకు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తు తమ ఇంటి వద్దకు వచ్చి ఈ కేవైసీ చేపించుకోవాలని శ్రామికులకు హుకుం జారీ చేస్తున్నారు . మీరు మా ఇంటి వద్దకు వచ్చి ఈ కేవైసీ చేయించుకోకుంటే మీ కార్డు రద్దు అయితాయని లేకుంటే మీకు పని కల్పించమని శ్రామికులను భయపెట్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తప్పు చేయకపోయినా ఫీల్డ్ అసిస్టెంట్లను కొందరిని ఉద్దేశపూర్వకంగా తొలగించారు. మరి ఈ ఫీల్డ్ అసిస్టెంట్ల పై గతంలో అనేక మార్లు అవినీతి ఆరోపణలపై ఫిర్యాదులు అందినప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఏది ఏమైనా తప్పులు చేయకపోయినా ఉద్దేశపూర్వకంగా రాజకీయంగా కొందరిని తప్పు చేసారని ఫీల్డ్ అసిస్టెంట్ తొలగించారని, నిజంగా తప్పు చేసిన వారిని రాజకీయ అండదండలతో కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ప్రజల వైద్యుడు రామసుబ్బయ్య ఇకలేరు

**అనంతపురం రూరల్, డిసెంబర్ 18:**
అనంతపురం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అహరం కృషి చేసిన, ప్రజల డాక్టర్గా గుర్తింపు పొందిన డాక్టర్ వై. రామసుబ్బయ్య గారు పరమపదించారు. గురువారం ఆయన తుది శ్వాస వదిలారు. డాక్టర్ రామసుబ్బయ్య 1933 జూలై 1వ తేదీ జన్మించారు. ఆరోజు వైద్యుల దినోత్సవం కావడం విశేషం. ఆరుగురు అన్నదమ్ముల్లో.. డాక్టర్ రామసుబ్బయ్య నాల్గవ సంతానం. వీరి సతీమణి వై సరస్వతమ్మ మూడు నెలల క్రితమే మరణించారు. డాక్టర్స్ డే రోజున జన్మించిన ఆయన.. కాల మహిమో, యాదృచ్ఛికమో గానీ వైద్య వృత్తిని స్వీకరించారు. ఆ వృత్తిలో అంచలంచెలుగా రాణిస్తూ అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల స్థాపనకు అవిరళ కృషి చేశారు. స్థానిక నేతలతోనూ, పెద్దలతోనూ, వైద్య సంఘాలు, ఎందరో దాతలతోనూ విరాళాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించి అనంతపురానికి వైద్య కళాశాల వచ్చేలా కృషి చేశారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో ఫిజీషియన్ గా పనిచేసిన ఆయన, అదే ఆసుపత్రి సూపరింటెండెంట్గా విధులు నిర్వర్తించారు. సుమారు అర్థ శతాబ్దం పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు విశేషంగా వైద్య సేవలు అందించారు. ఈయన పెద్ద కొడుకు మోహన్ రావ్ భారత సైన్యంలో అత్యున్నత అధికారిగా లెఫ్టినెంట్ జనరల్ హోదాలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రధాన్యత

*పరిటాల సునీత..*

**అనంతపురం రూరల్, డిసెంబర్ 18:**
ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడుకూడదని.. ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రధాన్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతపురం రూరల్ మండలంలోని ఏ.నారాయణపురం పంచాయతీ నుంచి పాపంపేట పంచాయతీని ప్రత్యేక పంచాయతీగా చేయాలని ఎమ్మెల్యే సునీతకు స్థానికులు విజ్ఞప్తి చేశారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనం, మారెమ్మ అమ్మవారి దేవాలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, భజన మందిరం కావాలని విన్నవించారు. సనప గ్రామంలో సిసి రోడ్లు కావాలని, మదిగుబ్బ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, మదిగుబ్బ తండా వరకు ఉన్న బి.టి రోడ్డు చెరువులో పాడైంది అది మరమ్మతులు చేయించాలని కోరారు. అలాగే తండాలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పంపనూరు గ్రామంలో సిసి రోడ్లు, సచివాలయమునకు కాంపౌండ్ వాల్, ఆంజనేయస్వామి భజన మందిరం కోసం అర్జీలు ఇచ్చారు. భూముల మ్యుటేషన్ గురించి విజ్ఞప్తి చేయగా.. తహసిల్దార్ తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. హౌసింగ్, పింఛన్ల కోసం అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ స్థానికంగా ఉన్న అధికారులు ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తే.. అవి మా వరకు రావన్నారు. కొన్ని చోట్ల సచివాలయం స్థాయిలోనే పరిష్కారమయ్యేవి ఉన్నాయన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీ గురించి వారికి సాధ్యాసాధ్యాలపై క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యమే కొన్ని సార్లు పెద్దవి అవుతాయన్నారు. భూముల మ్యూటేషన్లకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినా.. కొన్ని చోట్ల ఇంకా నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. మరోవైపు కార్యకర్తల సమావేశంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు ఏవైనా ఇబ్బందులు ఉంటే.. నేరుగా నన్నే కలవాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని. వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

# నాణ్యమైన వైద్యం అందిస్తాం.. అపోహలు వద్దు

### వైద్యాధికారి రాజేష్ కుమార్..

**బద్వేల్, డిసెంబర్ 18:**
ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తిప్పనపల్లె దళితవాడలో గురువారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది దోమల లార్వా, జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్యంపై గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సర్వేలో పైపు లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు గుర్తించి ,వెంటనే సచివాలయ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి వీధిలో తడి ప్రదేశాలలో అప్డేట్, నీటి కుంటలలో ఆయిల్ బాల్స్, వీధులలో బ్లీచింగ్



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రాజేష్ కుమార్



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రాజేష్ కుమార్

పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్, వినయ్ కుమార్ మాట్లాడుతూ గత అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు వివిధ జబ్బులతో మృతి చెందారన్నారు. వీరిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, దీర్ఘకాలికంగా బెడ్ రిడెన్ పేషంట్లు మృతి చెందారన్నారు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలన్నారు. వైద్య సిబ్బంది పనిగంటలే కాకుండా, అవసరమైతే 24 గంటలు పని చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ మహేంద్ర రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్వో చంద్రావతి, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సి హెచ్ ఓ ప్రభావతి, ఏఎన్ఎం మల్లీశ్వరి, సచివాలయం సెక్రటరీ, ఆశాలు పాల్గొన్నారు.

# మానసిక రుగ్మతలపై విద్యార్థినులకు అవగాహన

**దువ్వూరు, డిసెంబర్ 18:**
ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి డాక్టర్, మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్ . కవితా ప్రసన్న ఆధ్వర్యంలో మండల పరిధిలోని దువ్వూరు కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాలలో మానసిక రుగ్మతలపై స్కూల్ పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువు , క్రీడలు, యోగ, ధ్యానంమీద ద్యాస ఉంచాలని, హాలిడేస్ సమయంలో, స్కూల్ నుండి ఇంటికి పోయి న తర్వాత టీ వి, సెల్ ఫోన్ నందు యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, పబ్జి గేమ్స్ చూడకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ ఎనిమిది గంటలు నిద్ర పోవాలని తెలియ చేశారు, పరీక్షలు సమయం లో వత్తిడి కి గురికాకుండా పరీక్షలు ఫెయిల్ అయినా కుంగుబాటుకు గురి కావద్దని మరల పరీక్ష రాయవచ్చు అని తెలియ చేసారు.

తీవ్రమైనమానసిక వత్తిడి అనేది మెదడు అంతరాయం కలిగిస్తూ జ్ఞాపక శక్తిని కోల్పోతుంది, దానివల్ల రోజువారి జీవితం కష్టంగా మారుతుంది ఇది ప్రాణాంతకం కాదు, కానీ ప్రమాదకరమైన ప్రవర్తనకు దారి తీయవచ్చు. మూడింట ఒక వంతు మందిలో లక్షణాలు కాలక్రమేనా తీవ్రమవుతాయి పది శాతం మంది ఆత్మహత్య చేసుకుంటారు అందువల్ల సక్రమంగా చికిత్స చేయిస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలి, అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం శుక్రవారం జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

నందు ఓపికి వస్తే ఉచితముగా అవసరము అయిన వారికీ మందులు, కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. ప్రతి నెల మూడవ గురువారం దువ్వూరు ఆసుపత్రి కి వస్తానని తెలిపారు. అనంతరం పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని డాక్టర్ పరిశీలించారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ రోషిని, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, ఏఎన్ఎం మాధవిలత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయకుమారి, సిహెచ్ఓ శ్రావణి ఆశావర్కర్ పద్మావతి పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంతోనే గ్రామాల అభివృద్ధి

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ..

**రామకుప్పం, డిసెంబర్ 18:**
గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం మండల కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ సులోచన గుర్రప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో పది నెలల్లోనే పరిశ్రమలు ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22 వేల ఉద్యోగాలు అందుతాయిన్నారు. పి4 కింద బంగారు కుటుంబాలుగా మండలంలో 1764 పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగింది అన్నారు. త్వరలో మినీ ఏయిర్ స్ట్రిప్ శంకుస్థాపన చేసి సంవత్సరంలోపు నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు శరవేగంగా జరిగేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, తహసిల్దార్ కౌలేష్, ఎంపీడీవో




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

లక్ష్మీకాంత్, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ , సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, ఏం సి డైరెక్టర్ మునేంద్ర నాయక్, ఎంపీటీసీలు సర్పంచులు వివిధ ప్రభుత్వ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు జన్మదిన వేడుకలు

### వెయ్యి మొక్కలు పంపిణీ.. బాధ్యతాయుతంగా మొక్కలు పెంపకం.. బంగారు సంతోషి సంస్థలు ..

**ఎల్ఎన్ పేట, డిసెంబర్ 18:**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంటరీ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవ వేడుకలు ఎల్ఎన్ పేటలో గురువారం ఘనంగా నిర్వహించారు.బంగారు సంతోషి సంస్థల అధ్యక్షుడు వైశ్యరాజు. చంద్రశేఖర్ రాజు, వైశ్యరాజు. పాండురంగనాద రాజు, వైశ్యరాజు, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. దేవత, ఫలసాయి, ఔషధ, నీడనిచ్చే వెయ్యి మొక్కలు ఎల్ ఎన్ పేట,



.ఎల్ ఎన్ పేట జంక్షన్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం



జూనియర్ కళాశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

హిరమండలం మండలాల్లో పంపిణీ చేపట్టారు. వీటిని వివిధ శాఖల అధికారులు, యూనియన్ బ్యాంకు అధికారులు ప్రజాప్రతినిధులు, ఎల్ ఎన్ పేట జంక్షన్ లో డివైడర్, తహశీల్దార్, వెలుగు కార్యాలయాలు, ఎల్ ఎన్ పేట గ్రామంలో జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు.హిరమండలం మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామాల్లో, కళాశాల, పాఠశాల ఆవరణలో, ఆలయాలు ఆవరణలో మొక్కలు నాటారు.నాటడంతో పాటు బాధ్యతాయుతంగా సంరక్షణ చర్యలు చేపట్టతామని ప్రతిజ్ఞ చేశారు. ఎల్ ఎన్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి నీటి బోరు పరికరాలు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీలు శివ్వాల తేజేశ్వరరావు, వెలమల గోవిందరావు, ఎంపీటీసీ శిమ్మ.మోహనరావు తదితరులు పాల్గొన్నారు



ఓబులేసుకు నివాళులర్పిస్తున్న టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మాజీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి

## బాధిత కుటుంబానికి పరామర్శ

*టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి.. మాజీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..*

**అట్లూరు, డిసెంబర్ 18 :**
మండల పరిధిలోని కొండూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నేలటూరు ఓబయ్య కుమారుడు నేలటూరు ఓబులేసు(43) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపు దిప్పు.మల్లికార్జున రెడ్డి, మాజీ మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లికార్జున రెడ్డి అమర్నాథ్ రెడ్డి లతో పాటు సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి, పాల కొండు. రాజగోపాల్ రెడ్డి, బుర్రి.రాజా యాదవ్, ఎలక్ట్రీషియన్ నాగిరెడ్డి, నేలటూరు ఓబులపతి, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



మాజీ సియం జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి మండల కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి

## జగన్‌ని కలిసిన దువ్వూరు మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి

**దువ్వూరు, డిసెంబర్ 18:**
వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డినిదువ్వూరు మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి కలిశారు. గురువారం దువ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో పార్టీ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## కబడ్డీ పోటీల్లో ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానం

**కౌతాళం, డిసెంబర్ 18:**
మండలంలో ఏరిగిరి గ్రామంలో జరిగిన ఆదోని డివిజనల్ స్థాయి రోటరీ క్లబ్. గేమ్స్ అండ్ స్పోర్ట్స్, ఈవెంట్లలో దాదాపు 40 టీములు తలపడగా ఎరిగేరి పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ నాయుడు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరచడానికి కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాముని ప్రత్యేకంగా అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ రాము రాకతో పాఠశాల రాష్ట్రస్థాయి. కబడ్డీ,సాఫ్ట్ బాల్, బేస్బాల్ అథ్లెటిక్స్‌లో దాదాపు 32 మంది పాల్గొన్నారన్నారు. గ్రామ ప్రజలు సహకారంతో పాఠశాల ఆవరణ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీమతి శోభారాణి పాల్గొని వ్యాయామ ఉపాధ్యాయుని సన్మానించారు.




కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన ఎరిగేరి పాఠశాల విద్యార్థులు

## పట్టుగూళ్ల రైతులను ప్రోత్సహించాలి

*ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ..*

**రామకుప్పం, డిసెంబర్18:**
మండలంలో పట్టుగూళ్ల రైతులను ప్రోత్సహించి మల్బరీ తోటల పెంపకం కు సహకరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం పట్టుకున్న రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. హంద్రీనీవా నీరు రాకతో ప్రతి రైతు బోరుబావి పుష్కల నీరుతో వ్యవసాయం మరింత లాభ సాటిగా మార్చుకోవాలన్నారు. పట్టుగూళ్ళ షెడ్లు నిర్మాణంతో వాటి బిల్లులు కూడా సకాలంలో అందుతున్నాయన్నారు. సబ్సిడీ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ , గోకులం షెడ్లు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు అన్ని సంక్షేమ పథకాలు 50 శాతం పై రాయితీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. వాటి అన్నిటిని రైతులు అందిపుచ్చుకొని రైతే రాజు అన్న విధంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం పట్టుగూళ్లతో చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాజు, టిటిడి బోర్డ్ సభ్యుడు శాంతారాం, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎంపీపీ సులోచన, వైస్ ఎంపీపీ, వెంకట్రామ గౌడు,రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, నేతలు చిన్నకృష్ణ, చలపతి, రఘు, మనేంద్ర నాయక్ జయశంకర్, విజయ్ రెడ్డి, శంకరాచలం, అల్లి శీన, భాస్కర్,మంజునాథ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు .



సియం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకి అభిషేకం చేస్తున్న కూటమి నేతలు

# వెలుగుల సందేశం విశ్వాసాల ఉత్సవం

### జీసస్ గ్రేస్ ప్రేయర్ హౌస్ మందిరంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు

**నెల్లూరు, డిసెంబర్ 18:**
బుచ్చి, నగరంలోని జీసస్ గ్రేస్ ప్రేయర్ హౌస్‌లో సంఘకాపరులు సభ్యులు ఆధ్వర్యంలో భక్తి విశ్వాసాల ప్రభోదలతో భక్తి, ఆనందం, సామాజిక మైత్రి సమ్మేళనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్థనా మందిరం ఆవరణ అంతా క్రిస్మస్ అలంకరణలతో మెరిసిపోగా ప్రతిఒక్కరి ముఖంలో ఆనంద కాంతులు మెరిపించాయి.ఈ విశేష వేడుకలకు నగరంలోని ప్రముఖ క్రైస్తవ సంఘ నాయకులు, పలువురు పాస్టర్లు సంఘం పెద్దలు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభనిచ్చారు. బైబిల్ ఇన్ఫర్మేషన్ అండ్ రిసెర్చ్ సెంటర్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు భక్తులను ఆధ్యాత్మిక లోకానికి తీసుకెళ్లాయి. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఉత్సాహంగా సాగగా, పాల్గొన్న వారందరికీ స్నేహపూర్వక వాతావరణంలో భోజన విందు ఏర్పాటు చేశారు.అనంతరం 'క్రిస్మస్ పుట్టుక మానవ రక్షణ సందేశం' అనే అంశంపై వాక్యోపదేశకులు దేవదానం, సుధాకర్,రమణయ్య,పాల్ రాజ్ హృదయాన్ని హత్తుకునే ఉద్బోధనలు చేశారు.ఈ సందర్భంగా "యేసు జననం మానవాళికి రక్షణ వెలుగు అంధకారాన్ని తొలగించిన దైవ సందేశం"అంటూ వారి మాటలు భక్తుల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి.వేడుకల



ప్రీ -క్రిస్మస్ వేడుకలు సందర్భంగా పిల్లలతో కేక్ కట్ చేయిస్తున్న దృశ్యం

ముగింపులో జీసస్ గ్రేస్ ప్రేయర్ హౌస్ నిర్వాహకులు నారాయణ అందరికీ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




పత్యేక అలంకరణలో శ్రీ మంజునాథ స్వామి .
మహాశివపురాణం పఠిస్తున్న భక్తులు.

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

**స్వామివారికి పంచామృత, రుద్రాభిషేకం..**

**భక్తులకు అన్నప్రసాద వితరణ..**

**బెళుగుప్ప, డిసెంబర్ 18 :**
బెళుగుప్పలో కొలువైన ధర్మస్థలం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో గురువారం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయమే స్వామివారికి పంచామృత, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం భక్తులు ఆలయానికి చేరుకొని, స్వామివారి కి పంచామృతాభిషేకం, శ్రీ గౌరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని మాసశివరాత్రి సందర్భంగా మహా శివపురాణం చదివి తీర్థప్రసాదాలు పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలు కూరగాయల అరుణ, రాము కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

## 24న అంబేద్కర్ నగర్‌లో గోదాకళ్యాణం

**అన్ని బస్తీల్లో గోదాకళ్యాణం చేయుద్దాం..**
**-శ్రీరామ్ భక్తమండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ ..**

**తాడిపత్రి, డిసెంబర్ 18:**



స్థానిక అంబేద్కర్‌నగర్ శ్రీ అంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా ప్రారంభించిన ఇంటిలో ు తిరుప్పావై కార్యక్రమంలో భాగంగా గోదా అమ్మవారు మహావిష్ణువు యొక్క దేవతామూర్తులను తీసుకువచ్చి ప్రముఖ అర్చకులు చింతలరాయన్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఉదయం 11గంటలకు గోదాకళ్యాణం నిర్వహిస్తున్నామని జై శ్రీరామ్ భక్తమండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తిరుప్పావై పఠించడం, గోదాకళ్యాణం హిందూధర్మ విశిష్ఠతకు గురించి ప్రముఖ శ్రీ చింతల వెంకట రమణ స్వామి దేవస్థాన అర్చక పురోహితులు శ్రీ చింతలరాయన్ ప్రసంగము నెచ్చెదరని తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమము జరుగునని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా హిందూ బంధువులు ఎదురు చూస్తున్న శ్రీ చింతలరాయుడు మన వీధికే వేంచేయు చున్నాడని, మన ఇంటి గడప దగ్గరకు వస్తున్నారని, హిందువులం, ధర్మగంగ బింధువులం మైన మనమందరం కలిసి దేవదేవున్ని ఆహ్వానిద్దామన్నారు. మనం హిందువునని గర్వించాలని, దేశాన్ని రక్షించాలన్నారు. హిందువుగా జీవించు, హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అనేక పేదలబస్తీలలో, ఎక్కడైతే మత మార్పిడులు గురి కాబడుతున్న అణగారిన వర్గాలను హిందూ ధర్మానికి పునరాగమనం చేయడానికి ప్రయత్నం చేస్తూన్నామన్నారు. అందుకు హిందూ సోదరులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమున్నారు. దాతలు ఆర్థిక సహకారం అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్టేజి నిర్మాణము, అన్న ప్రసాద వితరణ, ప్రచార ఖర్చులు వ్యయం చేయవలసి ఉంటుందన్నారు. దాతలు ఆర్థికంగా సహకరిస్తే తాడిపత్రిలోని అన్ని బస్తీలలో ఈ కార్యక్రమాన్ని జరుపుకుందామన్నారు. ప్రతి శనివారము, మంగళవారము శ్రీ వ్యాసరాయ ప్రతిష్ఠిత ఏటిగడ్డ ఆంజనేయ స్వామి దేవస్థానము నందు సాయంకాలం 6.30 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహిస్తున్నామని హిందూ బాంధవులు పాల్గొనాలని కోరారు




ప్రత్యేక అలంకరణలో శ్రీ రంగనాథ స్వామి, శ్రీ గోదాదేవి
ఇంటింటికి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఇంటింటికీ తిరుప్పావై కార్యక్రమం

**తాడిపత్రి, డిసెంబర్18:**
పట్టణంలో ధనుర్మాసం సందర్భంగా ఇంటింటికీ తిరుప్పావై కార్యక్రమాన్ని 3వ రోజు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో చేపట్టారు. శ్రీ ఆండాళ్ అనుసరించిన తిరుప్పావై సేవా గోష్టి అత్యంత భక్తిశ్రద్ధల నడుమ అర్చకులు చింతల రాయన్, శ్రీనివాస్ దేశికన్ లు శ్రీ రంగనాథ స్వామి, శ్రీ గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. తిరుప్పావై విశిష్టతను వివరించారు.

## నర్రవాడ - కొత్తపేట రోడ్డుకు 2.95 కోట్ల నిధులు

**కూటమి సుపరిపాలన ప్రభంజనం..**
**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో గ్రామాల అభివృద్ధికి మహర్దశ ..**
**సీనియర్ నాయకులు మేకపాటి మాల్యాద్రి నాయుడు ..**

**ఉదయగిరి(దుత్తలూరు), డిసెంబర్ 18:**



దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తున్న సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలంలోనే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల.సురేష్ సారధ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని బిజెపి సీనియర్ నాయకులు మేకపాటి మాల్యాద్రి నాయుడు అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు అని తెలిపారు. గురువారం నర్రవాడలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో దుత్తలూరు మండలాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజలకు సంతృప్తి పాలనను శాసనసభ్యులు కాకర్ల సురేష్ అందిస్తున్నారని వారు తెలియజేశారు.నియోజకవర్గ ప్రజలకు చెప్పిన మాట తప్పకుండా మడమ తిప్పకుండా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నర్రవాడ కొత్తపేట రోడ్డుకు 2.95 కోట్లు రూపాయలు నిధులను మంజూరు చేసిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు అభినందనలు తెలియజేశారు.నియోజకవర్గ ప్రజల ఆశయాలను చిగురింప చేస్తున్నారని వెల్లడించారు. ప్రతిపక్ష నేతల అంచనాలకు అందకుండా సంక్షేమం అభివృద్ధి సమయపాలన ప్రజల వద్దకే పాలన సాగిస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను గ్రామాలలో కర్పూర హారతులతో దీవెనలు ఇస్తున్నారని వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన మార్కును సంపాదించుకున్నారు. నియోజకవర్గంలో అనూహ్యమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు దక్కుతోందని కొనియాడారు.

### సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ జ్యూరీ అవార్డు

# రాష్ట్రానికి గర్వకారణం

**18 నెలల కాలంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి దిశగా తీసుకెళ్లారు..**
**సీఎంకు ప్రత్యేక అభినందనలు ..**
**మంత్రి పయ్యావుల కేశవ్..**

**బెళుగుప్ప, డిసెంబర్ 18:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు "ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు ను ప్రకటించిన నేపథ్యంలో గురువారం అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించి ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తింపు కోసం ఎప్పుడూ



కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్




మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఆరాటపడరని, ప్రజల సంతృప్తి కోసమే పని చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 18 నెలల కాలంలోనే అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధిస్తూ దేశంలోని ప్రముఖులు రాష్ట్రం వైపు చూసే విధంగా పాలన అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన ఎకనామిక్ టైమ్స్ జ్యూరీ అవార్డును చంద్రబాబు కి ప్రకటించింది. ఇప్పటి వరకు కేంద్రంలో ఉన్న వారికే ఈ అవార్డు ఇచ్చారన్నారు. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి తొలిసారిగా ఇచ్చింది చంద్రబాబుకే అని మంత్రితో సహా కలెక్టర్లు కరతాల ధ్వనులు చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.




అంకంపల్లి హైస్కూల్లో కళ్యాణదుర్గం డివిజన్ స్థాయి జూడో పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్‌ఎం రాజశేఖర్ రెడ్డి, క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించిన టిడిపి నాయకులు పురుషోత్తమ నాయుడు

# వ్యక్తిగత రక్షణకు జూడో ఎంతో ముఖ్యం

**కళ్యాణదుర్గం డివిజన్ స్థాయి జూడో పోటీలు..**
**పోటీల నిర్వహణకు గ్రామస్తుల సహకారం..**
**ఎంఈఓ -2 హరికృష్ణ..**
**హెచ్ఎం రాజశేఖర్ రెడ్డి..**

**బెళుగుప్ప డిసెంబర్ 18:**
బెళుగుప్ప మండలం పరిధిలోని అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి వారి సహకారంతో అనంతపురం జూడో లీగ్ పోటీలలో భాగంగా గురువారం కళ్యాణదుర్గం డివిజన్ స్థాయి జూడో పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈఓ 2 హరికృష్ణ, హెచ్ఎం రాజశేఖర్ రెడ్డి,టీడీపీ నాయకులు పురుషోత్తమ నాయుడు, నరేంద్ర చౌదరి, ఇతర గ్రామస్తుల సహకారంతో ప్రారంభించారు. కళ్యాణదుర్గం డివిజన్ స్థాయి జూడో పోటీలలో అంకంపల్లి, మాకొడికి, వెంకటాద్రిపల్లి, యర్రగుంట పాఠశాలలు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో - 25 కేజీల విభాగంలో భరత్ నాయక్,- 30 కేజీల విభాగంలో మల్లికార్జున,- 35 కేజీల విభాగంలో హిమాయత్ -40 కేజీల విభాగంలో హిదాయత్,- 45 కేజీల విభాగంలో వినయ్,- 50 కేజీల విభాగంలో రిషి నాయక్,- 55 కేజీల విభాగంలో అస్లాం భాష,- 60 కేజీల విభాగంలో మహంతేష్,-66 కేజీల విభాగంలో భరత్,o66 కేజీల విభాగంలో విశాల్ స్వర్ణ పథకాలను సాధించారు. అలాగే ఇందులో అంకంపల్లి పాఠశాలల విద్యార్థులు యోగేంద్ర వెండి పతకం, సందీప్,ధర్మతేజ, వరుణ్ కుమార్, సంజయ్ కుమార్ కాంస్య పథకాలు సాధించారు. డివిజన్ స్థాయి జూడో పోటీల నిర్వహణకు గ్రామస్తుల సహకారం అద్భుతంగా అందించారు. జూడో పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు టిడిపి నాయకులు పురుషోత్తమ నాయుడు భోజన సదుపాయం కల్పించారు. సర్పంచ్ రుద్రానంద 25 స్పోర్ట్స్ డ్రెస్సులను దించారు. అరుణ్ అనే వ్యక్తి 12 వేల విలువ చేసి ఎలక్ట్రికల్ బెల్ ను, వేణుగోపాల్, నరసింహులు, నరేంద్ర చౌదరి లు వివిధ రకాలుగా సాయం అందించారు. అందరి సహకారంతో డివిజన్ స్థాయి జూడో పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, పిడి కోటప్ప, సర్పంచ్ రుద్రానంద,టీడీపీ నాయకులు పురుషోత్తమ నాయుడు, నరేంద్ర చౌదరి, గ్రామస్తులు వేణుగోపాల్, నరసింహులు, సోమశేఖర్, కృష్ణయ్య, శీన,ఈశ్వర్ శంకరయ్య,వెంకటేష్,సురేష్, చంద్ర,సత్యప్ప,ప్రతాప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




కళ్యాణదుర్గం డివిజన్ స్థాయి జూడో పోటీలలో గెలుపొందిన విద్యార్థులు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెట్లు దగ్ధం

**కాలిబూడిదైన డ్రిప్ పైపులు, అరటి, చీనీ చెట్లు..**
**రైతుకు రూ.లక్ష నష్టం..**
**ఆదుకోవాలని బాధితుడి విన్నపం..**

**బత్తలపల్లి, డిసెంబర్ 18:**
మండలంలోని గంటాపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రైతుకు తీరని నష్టం వాటిల్లింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. గంటాపురం గ్రామానికి చెందిన రైతు సింగారం నాగేష్ కు వేల్పుమడుగు రోడ్డు సమీపంలో వ్యవసాయ పొలం ఉంది. అందులో ఆయన నాలుగు ఎకరాల్లో ఆరేళ్ల వయసు గల చీనీ చెట్లు, మరో నాలుగు ఎకరాల్లో అరటి తోటను సాగు చేస్తున్నారు. వీటికి డబుల్ లేటర్ డ్రిప్ సిస్టం ద్వారా నీటి పారుదల సౌకర్యం కల్పించారు. ఎప్పటి లాగానే గురువారం నాగేష్



ప్రమాదంలో కాలిపోయిన డ్రిప్ వైర్లు, చీనీచెట్లు



ప్రమాదంలో కాలిపోయిన చీనీ, అరటి చెట్లు

పొలంలో పనులు చేసుకుంటుండగా, విద్యుత్ మెయిన్ లైన్ నుంచి, స్టార్టర్ బాక్స్ లోకి వచ్చే వైర్లు ఒకసారిగా షార్ట్ సర్క్యూట్ అయ్యాయి. దీంతో నిప్పురవ్వలు ఎగసిపడి కింద ఉన్న ఎండుగడ్డికి అంటుకున్నాయి. చూస్తుండగానే మంటలు తోటంలో వ్యాపించాయి. నాగేష్ వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించారు. స్థానికులు పరుగున వచ్చి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే తోటలో భారీ నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 20 కట్టల డ్రిప్ పైపులు, 90 చీనీ చెట్లు, 40 అరటి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. దీనివల్ల సుమారు రూ. లక్ష మేర ఆస్తి నష్టం సంభవించిందని బాధితుడు కన్నీరు మున్నీరవుతున్నారు. సాగుచేసిన తోట కళ్ళముందే కాలిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి తన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు నాగేష్ వేడుకుంటున్నారు.



తహసీల్దార్ షేక్షావలికి వినతిపత్రం అందిస్తున్న గ్రామ ప్రజలు

## జి.బి హళ్లి (హాసన్ పురం) గ్రామాన్ని పంచాయతీ కేంద్రంగా చేయాలి

**రొళ్ల, డిసెంబర్ 18 :**
జి.బి హళ్లి (హాసన్ పురం)గ్రామాన్ని గ్రామ పంచాయతీ కేంద్రంగా చేయాలని గురువారం తహసీల్దార్ షేక్షావలి,డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ కి ఆయా కార్యాలయాల్లో గురువారం గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.బి హళ్లి నసేపల్లి,నసేపల్లి గొల్లహట్టి కే.గొల్లహట్టి,గ్రామ ప్రజలు మాట్లాడుతూ గతంలో ఈ గ్రామాలను హూలికుంట పంచాయతీ కి చేర్చారు.మా గ్రామాల నుండి వృద్ధులు వికలాంగులు వివిధ కార్యాలయం పనుల నిమిత్తం పంచాయితీకి వెళ్లడానికి 6 కిలోమీటర్ దూరంలో ఉందని ఆ గ్రామానికి తమ గ్రామాల నుండి బస్సులు కాని ఆటోలు కాని లేవని తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి జి.బి హళ్లిని పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.



డిప్యూటీ ఎంపీడీఓ సుధాకర్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామప్రజలు

## పెన్షనర్ల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి

**అనంతపురం రూరల్, డిసెంబర్ 18:**
ప్రభుత్వ పెన్షనర్ల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యోగుల సమస్యలపై గురువారం స్థానిక వేణుగోపాల్ నగర్ లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులు ,అధ్యాపకులు ఎంతో మందికి డీఆర్ అరియర్స్, పిఆర్సి, ఐఆర్ ,ఇతర అలవెన్సులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది పెన్షనర్ల జీవితాలు చాలా దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించి పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న అధ్యాపకులన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశా లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూజారి పద్మశ్రీ అధ్యక్షతన విశ్రాంత అధ్యాపకులు మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ పల్లె చంద్రశేఖర్ రెడ్డి ,డాక్టర్స్ ఏ. శ్రీరాములు డాక్టర్ వీరబ్రహ్మంను సన్మానించినందుకు సంఘం జిల్లా కార్యదర్శి సిఎల్ఎం ప్రసాదు ఉపాధ్యక్షులు ఫ్రాన్సిస్ కోశాధికారి జనార్దన్ రెడ్డిని అభినందించారు.



మాట్లాడుతున్న నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ ఎస్.నిర్మలమురళి

## చదువుతో పాటు ధైర్యం ఉండాలి

**అనంతపురం రూరల్, డిసెంబర్ 18:**
నేటి విద్యార్థులకు చదువుతోపాటు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే ధైర్యం ఉండాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నారు. అనంతపురంలోని అరవిందనగర్ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు హెచ్ డబ్ల్యుఓ శ్రీమతి షహన్ తాజ్ అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వివరించారు. దేవుడు మనకు ఇచ్చిన మానవ జన్మను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నచిన్న కారణాలు, ఎవరో ఏదో అన్నారని, కష్టాలు వచ్చాయని, ప్రతి విషయాన్ని తలచుకుంటూ మానసికంగా కృంగిపోతూ, విద్యార్థులు అవమానంగా భరిస్తూ ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు అవమానాల నుంచి అభినందనలు వస్తాయన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఇవాళ మనల్ని అవమానించిన వారే మనం చదువుకొని ఉన్నత స్థానాలలో ఉన్నప్పుడు వారే అభినందిస్తారన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఎలాంటి గడ్డు పరిస్థితులను అయినా ఎదుర్కొనే ధైర్యం ముందు ఉండాలన్నారు. చదువుకోవడానికి ఎలాంటి అవమానాలు నైనా భరించే శక్తి మనలో రావాలన్నారు. విద్యార్థులు నిత్యం తమ మనసులో ధైర్యాన్ని నింపుకొని చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న శ్రీమతి డాక్టర్ ఎస్.నిర్మలమురళి, వాచ్ డబ్ల్యుఓ శ్రీమతి షహన్ తాజ్



# అల్లు అర్జున సిస్టర్‌గా మృణాల్ ఠాకూర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న–చె÷–లెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.

# హద్దుమీరిన అభిమానం



కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# దురంధర్‌తో సత్తా చాటిన అక్షయ్ ఖన్నా

'ధురంధర్' వంటి సూపర్ హిట్ సినిమాతో సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా క్రేజ్ మరోసారి ఆకాశాన్ని తాకింది. రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమాలో అక్షయ్ ఖన్నా రెహ్మాన్ డకైట్ అనే పవర్‌ఫుల్ నెగటివ్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విలన్ అయినప్పటికీ హీరోకంటే ఎక్కువ ప్రశంసలు దక్కడం ఆయన నటనకు నిదర్శనంగా మారింది. ప్రతి సీన్‌లో తనదైన స్టైల్, ఇంపాక్ట్‌తో మెరిసిన అక్షయ్ ఖన్నా 'ధురంధర్' సినిమాకు ప్రధాన బలంగా నిలిచారు. ఇదే ఏడాది ప్రారంభంలో విక్కీ కౌశల్ హీరోగా నటించిన 'చావా' సినిమాలో ఔరంగజేబు పాత్రలో అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆయన, ఇప్పుడు 'ధురంధర్'తో మరోసారి తన సత్తా చాటారు. కథ, పాత్ర ఏదైనా సరే.. తెరపై కనిపిస్తే తనదైన ముద్ర వేయడం అక్షయ్ ఖన్నాకే చెల్లింది అని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

ఇక సినిమాలతో పాటు అక్షయ్ ఖన్నా వ్యక్తిగత జీవితం కూడా తరచూ చర్చకు వస్తుంటుంది. ప్రస్తుతం ఆయన వయసు సుమారు 50 సంవత్సరాలు. అయినప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోలేదు. దీనిపై గతంలో ఓ మీడియా ఇంటర్వ్యూలో అక్షయ్ ఖన్నా చాలా స్పష్టంగా మాట్లాడారు. 'నాకు బాధ్యతలు వద్దు. నేను ఒంటరిగా ఉండటానికే ఇష్టపడతాను. ఎవరి గురించి ఆందోళన చెందకుండా నా జీవితాన్ని నేను ఆస్వాదించాలనుకుంటాను. నాకు ఇప్పుడు ఉన్న జీవితం చాలా బాగుంది. దాన్ని ఎందుకు మార్చుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. అక్షయ్ ఖన్నా ప్రముఖ బాలీవుడ్ నటుడు వినోద్ ఖన్నా కుమారుడు. 2025 నాటికి ఆయన మొత్తం ఆస్తులు సుమారు రూ.167 కోట్లుగా అంచనా వేయబడుతున్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో బంగ్లాలు, విలాసవంతమైన కార్లు ఆయన సొంతం. సినిమాలతో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడుల ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు. నటుడిగా, వ్యక్తిగా తనదైన మార్గంలో ముందుకు సాగుతున్న అక్షయ్ ఖన్నా, పెళ్లి లేకుండానే సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతూ బాలీవుడ్‌లో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. 'ధురంధర్' విజయంతో ఆయనకు మరిన్ని ఆసక్తికర పాత్రలు రావడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.







# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్

మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




# రెండి ఓటీటీల్లోకి సంతానప్రాప్తి రస్తు

ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.